**File No.WDASC-SRD/1/2020-SUPDT-WDA&SC-VSP**

## జిల్లా కలక్టరు వారి కార్యాలయము, విశాఖపట్నం

## విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) బ్యాక్‌లాగ్ ఉద్యోగముల భర్తీ కొరకు ప్రకటన

నెం .ఎ1/ 226/2020 తేది. 02 -03-2021.

విశాఖపట్నం జిల్లా నందు వివిధ ప్రభుత్వ శాఖలలో విభిన్న ప్రతిభావంతులకు (దివ్యాంగులకు) కేటాయించబడిన ఈ క్రింద తెలియ జేయబడిన బ్యాక్‌లాగ్ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయుటకు విశాఖపట్నం జిల్లాకు చెందిన విభిన్న ప్రతిభావంతుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడమైనది. అభ్యర్థి వయస్సు ధరఖాస్తు చేసేనాటికి 18 సంవత్సరములు పైబడి ది. 01-07-2021 నాటికి 52 (42+10) సంవత్సరములు దాటి ఉండరాదు. ధరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేది. 18 -03-2021.

| పోస్టుల గ్రూప్ కోడ్ | పోస్టు పేరు | ఉద్యోగ ఖాళీల సంఖ్య (సుమారుగా) | | | | కావలసిన విద్యార్హతలు / ఎంపిక విధానం |
|---|---|---|---|---|---|---|
| | | అంధులు | బధిరులు | శారీరక వైకల్యం కలిగిన వారు | మొత్తం | |
| ఎ) * | జూనియర్ అసిస్టెంట్ | 2 (ఓపెన్ -1 మహిళ -1) | - | 1 (ఓపెన్) | 3 | ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ ఉత్తీర్ణత. అభ్యర్థులు డిగ్రీలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారముగా ఎంపిక చేయబడతారు. ఆఫీస్ ఆటోమేషన్ నందు కంప్యూటర్ పరిజ్ఞాన పరీక్షలో ఉత్తీర్ణత సాధించవలసియుండును. |
| బి) | లేబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 | - | 1 (ఓపెన్) | - | 1 | ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూప్ నందు ఉత్తీర్ణత మరియు డి.ఎమ్.ఎల్.టి ఉత్తీర్ణత లేదా గుర్తింపు పొందిన సంస్థ నుండి బియస్సి ఎమ్.ఎల్.టి., సర్టిఫైడ్ లేబ్ టెక్నీషియన్ కోర్సు నందు ఉత్తీర్ణత. ఎ.పి. పారా మెడికల్ బోర్డు నందు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఉండవలెను. కనీస విద్యార్హత నందు సాధించిన మార్కుల మెరిట్ ఆధారముగా ఎంపిక చేయబడతారు.<br>ఈ పోస్టుకు అర్హత గల బధిర అభ్యర్థులు లేని ఎడల మాత్రమే శారీరక దివ్యాంగులు మరియు అంధులను పరిగణలోనికి తీసుకొనబడును. కావున ఈ పోస్టునకు అర్హత గల బధిరులు, శారీరక దివ్యాంగులు మరియు అంధులు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చును. |
| సి) | మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) | 3 (మహిళలు) | - | - | 3 | ఎస్.ఎస్.సి తో పాటు ఎం.పి.హెచ్.డబ్లు (ఫిమేల్) (18 మాసములు) ట్రైనింగు సర్టిఫికేట్‌తో పాటు ఎ.పి. పారా మెడికల్ బోర్డు నందు రిజిస్ట్రేషన్ ఉండవలెను. మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు. అభ్యర్థులు ఎం.పి.హెచ్.డబ్లు. పరీక్షలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారముగా ఎంపిక చేయబడతారు.<br>ఈ పోస్టుకు అర్హత గల అంధ అభ్యర్థులు (మహిళలు) లేని ఎడల మాత్రమే బధిరులు (మహిళలు) మరియు శారీరక (మహిళలు) దివ్యాంగులను పరిగణలోనికి తీసుకొనబడును. కావున ఈ పోస్టునకు అంధులు (మహిళలు), బధిరులు (మహిళలు) మరియు శారీరక దివ్యాంగులు(మహిళలు) కూడా ధరఖాస్తు చేసుకోవచ్చును. |
| డి) | వర్క్ ఇన్‌స్పెక్టర్ గ్రేడ్-4 / వర్క్‌షాప్ అటెండర్ / లాబ్ అటెండర్ | 2 (మహిళలు) | - | 1 (ఓపెన్) | 3 | 10వ తరగతి లేదా తత్సమాన పరీక్ష నందు ఉత్తీర్ణత మరియు ఏదైనా ఐ.టి.ఐ. ట్రేడ్ నందు ఉత్తీర్ణత. ఐ.టి.ఐ. లో సాధించిన మార్కుల మెరిట్ ఆధారముగా ఎంపిక చేయబడతారు. |
| ఇ) | షరాఫ్ | - | 1 (ఓపెన్) | - | 1 | 10వ తరగతి లేదా తత్సమాన పరీక్ష నందు ఉత్తీర్ణత. అభ్యర్థులు వైకల్య శాతం (25 మార్కులు), వయస్సు (15 మార్కులు) మరియు ఎంప్లాయిమెంట్ సీనియారిటీ (10 మార్కులు) ప్రకారం మొత్తం 50 మార్కుల మెరిట్ ఆధారంగాఎంపిక చేయబడతారు. |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఎఫ్) | ఆఫీస్ సభార్డినేట్ | * 1 (ఓపెన్) | 3 (ఓపెన్-2 (మహిళ-1) | 1 (ఓపెన్) | 5 | 7వ తరగతి ఉత్తీర్ణత | అభ్యర్థులు వైకల్య శాతం (25 మార్కులు), వయస్సు (15 మార్కులు) మరియు ఎంప్లాయిమెంట్ సీనియారిటీ (10 మార్కులు) ప్రకారం మొత్తం 50 మార్కుల మెరిట్ ఆధారంగాఎంపిక చేయబడతారు. |
| జి) | స్వీపర్ | - | 1 (ఓపెన్) | - | 1 | 5వ తరగతి పాస్ లేదా ఫెయిల్ | |
| హెచ్) | ఫిట్టర్ హెల్పర్ / పిహెచ్ స్వీపర్ / పిహెచ్ వర్కర్ | 1 (మహిళ) | 1 (ఓపెన్) | - | 2 | తెలుగు చదవడం, వ్రాయడం వచ్చి ఉండవలెను | |
| | షెడ్యూల్డ్ ఏరియా గిరిజనుల కొరకు ప్రత్యేకించబడినవి. | | | | | | |
| ఐ) * | ఆఫీస్ సభార్డినేట్ | - | - | 1 (ఓపెన్) | 1 | 7వ తరగతి ఉత్తీర్ణత. అభ్యర్థులు వైకల్య శాతం (25 మార్కులు), వయస్సు (15 మార్కులు) మరియు ఎంప్లాయిమెంట్ సీనియారిటీ (10 మార్కులు) ప్రకారం మొత్తం 50 మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడతారు.<br>ఈ పోస్టులకు షెడ్యూల్డ్ ఏరియాకు చెందిన షెడ్యూల్డ్ తెగల దివ్యాంగ అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలి. | |
| జె) | కుక్ | 1 (మహిళ) | - | - | 1 | తెలుగు చదవడం వ్రాయడం వచ్చి ఉండవలెను. అభ్యర్థులు వైకల్య శాతం (25 మార్కులు), వయస్సు (15 మార్కులు) మరియు ఎంప్లాయిమెంట్ సీనియారిటీ (10 మార్కులు) ప్రకారం మొత్తం 50 మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడతారు.<br>ఈ పోస్టులకు షెడ్యూల్డ్ ఏరియాకు చెందిన షెడ్యూల్డ్ తెగల దివ్యాంగ అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలి.<br>ఈ పోస్టుకు అర్హత గల అంధ మహిళా అభ్యర్థులు లేని ఎడల మాత్రమే అర్హత గల అంధ పురుష అభ్యర్థులు, బధిరులు మరియు శారీరక దివ్యాంగులను పరిగణలోనికి తీసుకొనబడును. కావున ఈ పోస్టునకు అంధులు (మహిళలు మరియు పురుషులు), బధిరులు మరియు శారీరక దివ్యాంగులు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చును. | |
| | మొత్తం | 10 | 7 | 4 | 21 | | |

ఇతర ముఖ్య సూచనలు :

1) ఉద్యోగ ప్రకటన, సూచనలు మరియు ధరఖాస్తు నమూనా జిల్లా వెబ్ సైట్ **https://visakhapatnam.ap.gov.in** ద్వారా పొందవచ్చును. లేదా కార్యాలయ పనివేళలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయము, రాణీ చంద్రమణీ దేవి ఆసుపత్రి ప్రాంగణం, పెద వాల్తేర్, విశాఖపట్నం నందు పొందవచ్చును.

2) పూర్తి చేయబడిన ధరఖాస్తులు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, రాణీ చంద్రమణీ దేవి ఆసుపత్రి ప్రాంగణం, పెద వాల్తేర్ జంక్షన్, విశాఖపట్నం-530017 అను చిరునామాకు ది.19-03-2021 సాయంత్రం గం|| 5.00 లోపు స్వయంగా గాని లేదా పోస్టు ద్వారా గాని అందజేయవలెను. గడువు తేదీ తదుపరి అందిన ధరఖాస్తులు స్వీకరించబడవు.

3) పోస్టు ద్వారా అందడంలో జరిగిన జాప్యానికి జిల్లా పరిపాలనా యంత్రాంగము బాధ్యత వహించదు.

4) కవరు మీద 'విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగము (గ్రూప్ కోడ్ ........) కొరకు' అని వ్రాయవలెను.

5) ఒకే గ్రూపులోని పోస్టులకు వేరు వేరుగా ధరఖాస్తు చేయనవసరం లేదు.

6) అర్హతను బట్టి వేరు వేరు గ్రూపులకు, వేరు వేరుగా ధరఖాస్తు చేసుకొనవచ్చును.

7) షెడ్యూల్డ్ ఏరియా గిరిజనుల కోసం ప్రత్యేకించబడిన పోస్టులకు షెడ్యూల్డ్ ఏరియాకు చెందిన షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

8) షెడ్యూల్డ్ ఏరియా గిరిజనుల కోసం ప్రత్యేకించబడిన పోస్టులకు దరఖాస్తు చేయు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు తప్పని సరిగా 'మీ సేవా' కేంద్రం ద్వారా తీసుకున్న కుల ధృవీకరణ పత్రము మరియు లోకల్ షెడ్యూల్డ్ ఏరియా ధృవపత్రము జతచేయవలెను.

9) షెడ్యూల్డ్ ఏరియాకు సంబంధించిన గిరిజనులు వారి అర్హతను బట్టి నోటిఫికేషన్‌లో తెలిపిన ఏ గ్రూపు పోస్టులకైనా దరఖాస్తు చేసుకోవచ్చును. అయితే షెడ్యూల్డ్ ఏరియా గిరిజనుల కోసం ప్రత్యేకించబడిన పోస్టుల కొరకు ప్రత్యేకంగా వేరొక దరఖాస్తు చేసుకొనవలెను.

10) దరఖాస్తుతో పాటు స్వయం ధృవీకరణ చేసిన 1) పుట్టిన తేదీ ధృవపత్రం, 2) సదరం వైద్య ధృవీకరణ పత్రం, 3) విద్యార్హతల ధృవీకరణ పత్రములు 4) ఎంప్లాయిమెంట్ కార్డు, 5) 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, 6) నివాస ధృవీకరణ ప్రతము, 7) జనన ప్రదేశం ధృవీకరణ పత్రం 8) రేషన్ కార్డు 9) ఆధార్ కార్డు, 10) రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు (ఒకటి దరఖాస్తుకు అతికించి మరొకటి) జతచేయవలెను. ధృవపత్రములు జతచేయబడని దరఖాస్తులు తిరస్కరించబడును.

11) కనీస విద్యార్హత/ సాంకేతిక విద్యార్హతలకు సంబంధించిన మార్కుల ధృవీకరణ పత్రములు తప్పని సరిగా జతపరచవలెను.

12) శారీరక మరియు దృష్టిలోపం గలవారైతే వైకల్య శాతం కనీసం 40 శాతం ఉండవలెను. బధిరుల విషయములో కనీస వైకల్యం 75 శాతం కలిగి ఉండవలెను. వైకల్య శాతం స్పష్టంగా ఉన్న వైద్య ధృవపత్రం మాత్రమే అంగీకరించబడును.

13) ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారము ఎంపిక కాబడిన అభ్యర్థులు వైకల్య ధృవీకరణ కొరకు అప్పిలేట్ మెడికల్ బోర్డుకు పంపడానికి నియామక కమిటీకి అధికారం కలదు.

14) ఈ ప్రకటనలో చూపబడిన ఉద్యోగ ఖాళీల సంఖ్య సుమారుగా చూపబడింది. చూపబడిన ఖాళీల సంఖ్య పెరగవచ్చును లేదా తగ్గవచ్చును.

15) ఈ ప్రకటనలో చూపబడిన పోస్టులు/ఖాళీలు రద్దు చేయుటకు లేదా ఈ ప్రకటనను పూర్తిగా రద్దు చేయుటకు జిల్లా పరిపాలనా యంత్రాంగమునకు పూర్తి అధికారం కలదు.

16) దరఖాస్తు చేసినంత మాత్రాన ఉద్యోగ నియామక విషయములో ఎటువంటి గ్యారంటీ లేదు.

17) అభ్యర్థుల ఎంపిక కొరకు వ్రాత పరీక్షగాని మౌఖిక ఇంటర్వ్యూ గాని ఉండవు.

18) అర్హత లేని మరియు అసంపూర్తి దరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

19) అభ్యర్థులు వారి వైకల్య తరగతికి చెందిన ఉద్యోగములకు మాత్రమే అర్హులు.

20) మహిళలకు మాత్రమే ఖాళీలు చూపబడిన ఉద్యోగములకు మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవలెను.

21) దివ్యాంగులు కాని వ్యక్తులు ఈ ఉద్యోగములకు దరఖాస్తు చేయరాదు.

22) ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి దరఖాస్తు చేయదలచినచో సంబంధిత అధికారి అనుమతి పత్రముతో మాత్రమే దరఖాస్తు చేసుకోవలెను. లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

23) ఇతర వివరములు లేదా సందేహ నివృత్తి నిమిత్తం విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయము ఫోన్ నెం.0891-2562585 / 8341478684 ను సంప్రదించవలెను.

జిల్లా కలక్టరు
విశాఖపట్నం జిల్లా

Signed by V Vinay Chand I
A S
Date: 02-03-2021 17:47:49
Reason: Approved

# విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రత్యేక నియామకాలు

మార్చి, 2021

## ధరఖాస్తు

| అభ్యర్థి పాస్‌పోర్ట్ సైజు ఫోటో |
|---|

జిల్లా కలక్టరు, విశాఖపట్నం జిల్లా వారికి,

........................................................... ఉద్యోగము (గ్రూప్ కోడ్ ........) కొరకు ధరఖాస్తు

| వైకల్య తరగతి : ( ✔ ) | అంధులు | | బధిరులు | | శారీరక వికలాంగులు | |
|---|---|---|---|---|---|---|

| | | | | |
|---|---|---|---|---|
| 1) | అభ్యర్థి పూర్తి పేరు (ఇంటి పేరుతో సహా) | : | | |
| 2) | తండ్రి పేరు | : | | |
| 3) | వివాహిత మహిళ అయినచో భర్త పేరు | : | | |
| 4) | పుట్టిన తేది | : | | వయస్సు (నిండిన సం॥లు) |
| 5) | వైకల్య శాతం (సదరం సర్టిఫికెట్ ప్రకారం) | : | | |
| 6) | సొంత జిల్లా | : | | |
| 7) | ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు పూర్తి చిరునామా పిన్ కోడ్‌తో సహా | : | | |
| 8) | విద్యార్హతలు :<br>(ఎ) సాధారణ విద్యార్హతలు (అకడమిక్) | : | | |
| | (బి) సాంకేతిక విద్యార్హతలు (టెక్నికల్) | : | | |
| 9) | ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ తేది. | : | | సీనియారిటీ (నిండిన సం॥లు) |

10) సాధారణ విద్యార్హతలకు సంబంధించి చదివిన పాఠశాల / కళాశాల / సంస్థల పేర్లు (స్టడీ సర్టిఫికెట్ జతపరచవలెను)

| పాఠశాల / కళాశాల / సంస్థ పేరు, గ్రామం / మండలం / జిల్లా | ఉత్తీర్ణమైన నెల, సంవత్సరం | తరగతి / కోర్సు |
|---|---|---|
| | | 1వ తరగతి |
| | | 2వ తరగతి |
| | | 3వ తరగతి |
| | | 4వ తరగతి |
| | | 5వ తరగతి |
| | | 6వ తరగతి |
| | | 7వ తరగతి |
| | | 8వ తరగతి |
| | | 9వ తరగతి |
| | | 10వ తరగతి |

11) నోటిఫికేషన్‌లో పేర్కొన్న సాధారణ / సాంకేతిక అర్హత పరీక్షలకు సంబంధించిన మార్కుల వివరములు :

| వివరము | పాసైన పరీక్ష | గరిష్ఠం మార్కులు | పొందిన మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| సాధారణ విద్యార్హత (అకడమిక్) | | | | |
| సాంకేతిక విద్యార్హతలు (టెక్నికల్) (వర్తించినచో) | | | | |

12) జత పరచిన ధృవపత్రములు ( ✔ )చేయండి

| | |
|---|---|
| 1) పుట్టిన తేది | |
| 2) సదరం సర్టిఫికెట్ | |
| 3) స్థిరనివాసం | |
| 4) ఎంప్లాయిమెంట్ కార్డు | |
| 5) స్టడీ సర్టిఫికెట్లు (పై జాబితా ప్రకారం) | |
| 6) రేషన్ కార్డు | |
| 7) ఆధార్ కార్డు | |

సాధారణ విద్యార్హతలు (అకడమిక్) జతపరిచిన ధృవపత్రములు వ్రాసి ( ✔ ) చేయాలి.

| | |
|---|---|
| 1) | |
| 2) | |
| 3) | |

సాంకేతిక విద్యార్హతలు (టెక్నికల్) జతపరిచిన ధృవపత్రములు వ్రాసి ( ✔ ) చేయాలి.

| | |
|---|---|
| 1) | |
| 2) | |
| 3) | |

ధరఖాస్తులో తెలిపిన వివరాలు నాకు తెలిసినంత వరకు వాస్తవమేనని, ఏ మెడికల్ అథారిటి చేత నేను ప్రభుత్వ సర్వీసుకు అనర్హుడని ఎప్పుడూ ప్రకటించబడలేదని ధృవీకరిస్తున్నాను.

| | |
|---|---|
| ఫోన్ /మొబైల్ నెంబర్ | |
| ధరఖాస్తు తేది | |

ధరఖాస్తుదారు సంతకం